ప్రజా విశ్వంభర

# చేనేత రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలి



విశ్వంభర, ఎల్బీనగర్: శ్రీ దేవ భావన ఋషి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం పాలక వర్గ సభ్యులు తాటి ఎల్లయ్య, తిరందాసు నరసింహ మాట్లాడుతూ చేనేత రంగం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోం దన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులకు షరతులు లేకుండా పెన్షన్, 'పద్మశాలి భరోసా' పథకం, ఆరోగ్య కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. చేనేత ఉత్పత్తులకు ప్రభుత్వ కొనుగోళ్లలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మార్కెటింగ్, బ్రాండింగ్, ఆన్‌లైన్ విక్రయాలు, ఎగుమతులకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. చేనేత ముడిసరుకును సబ్సిడీపై అందించాలని, థ్రిఫ్ట్ ఫండ్‌ను క్రమం తప్పకుండా విడుదల చేయాలని, ఆధునిక డిజైన్లు, సాంకేతికతపై కార్మికులకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన సహకార సంఘా నికి తలెత్తిన సమస్యలపై అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. కార్యక్ర మంలో సంగేపు విజయలక్ష్మి, కే. సత్యనారా యణ, తాటి అర్చనతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవాలకు ఆహ్వానం



విశ్వంభర, చైతన్యపురి: చైతన్యపురి డివిజన్ ఎం సి హెచ్ కాలనీ అధ్యక్షుడు శ్రీహరి బోనాల మహోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బోనాల పండుగ వేడుకలకు ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని,అమ్మవారి ఆశీస్సులతో ఈ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## ప్రశంస మరింత బాధ్యతను పెంచుతుంది

: సెక్రటరీ ఎన్ సంతోష్ కుమార్




విశ్వంభర, ఇబ్రహీంపట్నం :ప్రశంస మరింత బాధ్యతను పెంచుతుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ గ్రేడ్ -2 ఎన్. సంతోష్ కుమార్ తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకు న్నాడు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ప్రశంసా పత్రం అంద చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనకు లభించిన గుర్తింపుకు కృతజ్ఞ తలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ మరింత కష్టపడి రైతులకు సేవలు అందిస్తానని తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశ్వంభర, మీర్ పేట్: 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాలాపూర్ చౌ రస్తా లో భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ జండాను సామిడి గోపాల్ రెడ్డి ఆవిష్కరిం చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గట్టు వీరన్న పన్నాల సురేష్ ,కోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవత్ స్వామినాయక్., మండల్ వైస్ ప్రెసిడెంట్ వరి కుప్పలశివా , శ్రీనివాస్, గిరి బాబు, తిరుపతయ్య, కృష్ణ, నర్సింహా , రవి, చిన్న కేతావత్, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విశ్వంభర, సరూర్ నగర్: 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్కే పురం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -3 లో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారూ. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మారోజు రామాచారీ, గొడుగు శ్రీనివాస్ ,కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, జగన్మోహన్ రెడ్డి, లాల్ మహమ్మద్, ముచింతల జగన్ ,దశరత్ మహారాజ్, చిటరి యాదమ్మ, వల్లూరి రమేష్, రవి చిన్న, బాలస్వామి, వీర స్వామి, యాదగిరి, వెంకటేష్, ఉమర్, ఉస్మాన్ మైసయ్య, కీర్తన, నీరుడు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీ నగర్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చంద్రపురి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఎల్బీనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విశ్వంభర, సరూర్ నగర్: మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలోని టీజీ5 చానెల్ రాష్ట్ర కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు టీజీ5 చైర్మన్ , బిజెపి తెలంగాణ రాష్ట్ర మీడియా కన్వీనర్, కిసాన్ మోర్చా బి.వి.ఆర్ వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులతో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## తండ్రి అంత్యక్రియల ఖర్చుల పై వివాదం

# కత్తెరతో తమ్ముడి దాడి.. అన్న మృతి



విశ్వంభర, సరూర్ నగర్ : తండ్రి అంత్యక్రియల ఖర్చులవిషయంలో అన్నదమ్ముల మధ్య తలెత్తిన వివాదంవిషాదాంతమైంది. డబ్బుల విషయంలో జరిగిన గొడవలో తమ్ముడు కత్తెరతో అన్న పై దాడి చేయడంతో అతడుప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సరూర్ నగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని చంపాపేట కుమ్మరిబస్తీలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కుమ్మరిబస్తీకి చెందిన వెంకటేశ్ (28), అతని తమ్ముడు శివ(26) మధ్య తండ్రి అంత్యక్రియల ఖర్చులకుసంబంధించిన డబ్బుల విషయంలో కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. అంత్యక్రియల ఖర్చుల్లో తన వాటా ఇవ్వలేదంటూ శివ తన అన్న వెంకటేశ్ తో తరచూ గొడవపడేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలోశనివారం మరోసారి ఇద్దరి మధ్య వాగ్వాదంచోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో ఆగ్రహానికిగురైన శివ కత్తెరతో వెంకటేశ్ పై దాడి చేసినట్లుసమాచారం. తీవ్ర గాయాలతో వెంకటేశ్ అక్కడికక్కడేమృతి చెందినట్లు తెలుస్తోంది. అనంతరం నిందితుడుఅక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులుఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం ఆస్పత్రికితరలించారు. కేసు నమోదు చేసి నిందితుడి కోసంగాలింపు చేపట్టడంతో పాటు హత్యకు దారితీసిన పరిసితులపె సరూర్ నగర్ పోలీసులు దర్యాపు చేపట్టారు.

## నరసింహ కుటుంబానికి మబ్బు మహేష్ ఆర్థిక సాయం



విశ్వంభర, గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బండారి నరసింహ కుటుంబాన్ని మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ పరామర్శించి అండగా నిలిచారు. నరసింహ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మబ్బు మహేష్, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. "మానవసేవే మాధవసేవ" అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఆయన, గ్రామ పెద్దల సమక్షంలో నరసింహ కుటుంబానికి రూ.5,016 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మబ్బు మహేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. నరసింహ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ సంపత్, నవీన్ గుప్తా, చెన్నపరెడ్డి, రామంజి, అఖిల్, మహేష్, లక్ష్మీనారాయణతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాగర్‌గూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశ్వంభర, నాగర్‌గూడ: గ్రామ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాగర్‌గూడ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఈదుల కృష్ణ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్ గౌడ్ హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ భవనం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రం వేణు, నాయకులు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన స్వాతంత్ర్యం కోసం కృషి చేయాలి : హేమ సుదర్శన్



విశ్వంభర, హిమాయత్ నగర్ : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాదు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ జెండాను ఆవిష్కరించి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం పరిరక్షించబడినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో అసమానతలు, వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




విశ్వంభర, చైతన్యపురి: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ సీఐ కె. సైదులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

## ఇంజపురి వసంతకు కవి పద్మ పురస్కారం



విశ్వంభర, హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ గజల్ కవయిత్రి ఇంజపురి వసంతకు 'కవి పద్మ పురస్కారం' లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో నిర్వహించిన 'మాతృభూమికి మంగళ హారతి' కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. తెలుగు సాహిత్యం, కవితా రంగానికి ఇంజపురి వసంత అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం, సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందజేశాయి. అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రవికుమార్ పురస్కారం ప్రదానం చేసి ఇంజపురి వసంతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, ప్రముఖులు పాల్గొని ఇంజపురి వసంతను అభినందించారు. గజల్ కవితా రంగంలో ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవులు, కళాకారులు, మేధావులు పలువురు వసంతను అభినందించారు.

## రామన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



విశ్వంభర, రామన్నపేట: రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ లాల్‌బహదూర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరాలు వెల్లడించారు. రామన్నపేట మండలంలో 21 గ్రామ పంచాయతీలు, 55,477 ఎకరాల భూవిస్తీర్ణం, సుమారు 55 వేల జనాభా ఉన్నట్లు తెలిపారు. మండలంలో 17,829 ఇళ్లు, 17,464 రేషన్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. భూభారతి ద్వారా 17,029 రిజిస్ట్రేషన్లు జరగగా, ప్రభుత్వానికి రూ.26.97 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. మండలంలో 28,883 మంది పట్టాదారులు ఉండగా, 18,939 పాస్‌పుస్తకాలు జారీ చేసినట్లు తెలిపారు. 2024--26 మధ్య 603 కళ్యాణలక్ష్మి, 24 షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. ఓటరు సవరణ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల పెద్దలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ గౌలిపుర చౌరస్తా లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశ్వంభర, గౌలిపుర : పాతబస్తీ యాకుత్ పుర నియోజకవర్గంలోని గౌలిపుర చౌరస్తాలో ప్రవీణ్ రాజు( అడ్వకేట్) ఆధ్వర్యంలో80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీఎం ప్రవీణ్ రాజు మాట్లాడుతూ, ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీసు అధికారి రామరాజు గారితో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ జరిపించడం ఎంతో సంతోషకరమని అలాగే జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎందరో మహానుభావుల పోరాట ఫలితం వలన మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అలాగే మన దేశంలో ఉన్న స్వేచ్ఛ.స్వాతంత్రం తెలుపుతూ పావురాలను పైకి వదిలారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది, భారత్ మాతాకీ జై అంటూ, వందేమాతరం అంటూ నినాదాలు చేసి స్వీట్లు పంచిపెట్టుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో బి విశ్వరాజు, బి చంద్రకాంత్, వరుణ్, ఓంకార్, మని ప్రశాంత్, ప్రణవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశ్వంభర, మహాదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురావేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకొని, బ్రిటిష్ కాలం నుండి విముక్తి జరిగిన రోజును భారతదేశశీ స్వాతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నశీ అని దాదాపు 200 ఏళ్ళు బ్రిటిష్ పాలనలో మగ్గిపోయిన యావత్ భారతవని ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సాధించుకుంది, అని దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల ప్రధానకార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చాగర్ల రవీందర్, కోశాధికారి ఊదరి పూర్ణచందర్, కార్యదర్శి సంతోష్, మండల నాయకులు, ఐలయ్య, వెంకటేష్, సాయి, రాకేష్, శ్రావణ్, లక్ష్మీనారాయణ, పోషన్న, సంపత్, చంటి, జీవన్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగమూర్తుల ఫలితమే స్వాతంత్ర్యం



విశ్వంభర, సదాశివపేట్: 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాయబ్ వెంచర్ అధినేత, సామాజికవేత్త మహమ్మద్ వాజిద్ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ వాజీద్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే స్వాతంత్రం లభించిందని, నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉంటున్నారంటే వారి త్యాగ ఫలితమేనని తెలిపారు. ప్రపంచ దేశాలు భారతదేశ అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖీజర్ మహమ్మద్ ఇబ్రహీం నయా గ్రూప్ ఎండి, వాజిద్ గ్రూప్ డైరెక్టర్లు తోట చంద్రశేఖర్, మహమ్మద్ నజీర్ మౌలానా పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



విశ్వంభర, మహాదేవపూర్: మహాదేవపూర్ బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకుడు ఎం.డి. అలీమ్‌ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంకర్ బహూకరణ



విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కాసుల సురేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవం అని అన్నారు. సిరిగిరిపురం గ్రామ ప్రజలకు, గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని గ్రామ ప్రజలకు వాటర్ సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో వాటర్ ట్యాంకర్ ని స్వతంత్ర దినోత్సవ సందర్భంగా వాళ్ల నాన్న పేరు మీద అందజేసినట్టు గ్రామ మాజీ సర్పంచ్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాలకవర్గంతో పాటు, పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.